# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 23 మార్చి-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## గణపతిది ముమ్మాటికి రేవంత్ సర్కారు చేసిన హత్యనే : కేటీఆర్



## సీఎం వ్యాఖ్యలతో రాష్ట్రానికి నష్టం



### బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 22 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతారాహిత్యం, అవగాహనలేమితో మాట్లాడే మాటలు తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం నర్మెట్ట బహిరంగసభలో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి.. హైదరాబాద్‌లో1972 నుంచి ఉన్న అంతర్జాతీయ సంస్థ ఇక్రిశాట్‌ను అమెరికా సంస్థ అనడం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. నల్లమల సరిహద్దులు, కృష్ణా-గోదావరి జలాలు, సుంకేసుల ప్రాజెక్టుల మీదే కాదు.. కండ్ల ముందున్న సంస్థలపై కూడా క్లారిటీ లేదా? అని ప్రశ్నించారు. 'రేవంత్‌రెడ్డి గారూ.. పటాన్‌చెరులో దశాబ్దాలుగా పనిచేస్తున్న ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన ఇక్రిశాట్ .. ఏ ఒక దేశానికీ చెందినది కాదు. ఇది సీజీఐఏఆర్ వ్యవస్థలో భాగమైన స్వతంత్ర అంతర్జాతీయ పరిశోధనా సంస్థ. దీని ఏర్పాటులో అంతర్జాతీయ ఆహార సంస్థ (ఎఫ్ఏవో), యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ), వరల్డ్ బ్యాంక్ కీలక పాత్ర పోషించాయి. ప్రారంభ దశలో ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ల సహకారంతోపాటు భారత ప్రభుత్వం, పలు దేశాల మద్దతుతో నడుస్తున్న గ్లోబల్ వేదిక' అని హరీశ్‌రావు వివరించారు. దాన్ని అమెరికా రీసెర్చ్ సెంటర్ అని సీఎం చెప్పడం దారుణమని దుయ్యబట్టారు. 'ఇంత ప్రాథమిక విషయాలు కూడా తెలియని స్థితిలో మీరు రాష్ట్రాన్ని నడుపడం వల్ల తెలంగాణ ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరు చేసే ప్రతి వ్యాఖ్య బాధ్యతాయుతంగా వాస్తవాల ఆధారంగా ఉండాలి. ఇప్పటికైనా నోటికి ఏది వస్తే అది మాట్లాడటం మానుకుని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి' అంటూ ఎక్స్ ద్వారా హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు.

### గ్యాస్, చమురు సంక్షోభం వేళ
## ప్రధాని ఉన్నత స్థాయి సమావేశం..



న్యూఢిల్లీ, మార్చి 22: పశ్చిమాసియా యుద్ధం తీవ్రతతో దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం, ముడి చమురు కొరత వంటి అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. యుద్ధం కారణంగా భారత్‌లో గ్యాస్ నిల్వలు, విద్యుత్, ఎరువులు సరిపోను ఉన్నాయా? లేదా? అనే అంశంపై కేంద్ర మంత్రులతో ఆదివారం ప్రధాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసరాలైన గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో అంతరాయం లేకుండా చూడాలని మోడీ సూచించారు. మూడు వారాలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత్ ఇంధన కొరత, గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశ ప్రజల్లోని భయాలను తొలగించాలనే ఉద్దేశంతో ప్రధానంగా ఇంధన మిగతా 4లో..

# రైతుభరోసా విడుదల

- నర్మెట్ట రైతు ఉత్సవాల్లో మీట నొక్కిన సీఎం రేవంత్
- నేడు రైతుల ఖాతాల్లో నిధుల జమ
- తొలి విడతగా 70 లక్షల మందికి రూ.3600 కోటు



సిద్దిపేట/మార్చి 22 : యాసంగి పంటసాగుకు సంబంధించిన రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం రైతు ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం.. ఈ సందర్భంగా సభావేదికపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్, దామోదర రాజనర్సింహాతో కలిసి ల్యాప్‌టాప్‌లో రైతుభరోసా నిధుల విడుదలకు సంబంధించిన బటన్ నొక్కారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాటప్రకారం ప్రతి సీజన్‌లో రైతుభరోసా పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. క్రితంసారి 9రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తుచేశారు. ఈసారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా మూడు విడతలుగా రైతుభరోసా సహాయం చేస్తామని చెప్పారు. ప్రస్తుతం తొలివిడతగా రూ.3600 కోట్లు, మరో 20 రోజుల్లోగా రూ.2700 కోట్లు, ఆ తర్వాత 20 రోజులకు రూ.2700 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. మొత్తంగా 45 రోజుల్లోపు రూ.9 వేల కోట్లు రైతులందరికీ అందుతాయన్నారు. రుణమాఫీ, రైతుభరోసా, వరిపంటకు బోనస్ విషయంలో రైతులకు లోటు లేకుండా చూసుకున్నామని చెప్పారు. సిద్దిపేట గడ్డపై నుంచి 70లక్షల మంది రైతులకు పెట్టుబడి సహాయం అందించడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. కాగా, రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 68.89 లక్షల మందికి లబ్ధి చేకూరనుందని, మొత్తం రూ.3,446.94 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రభుత్వ విభాగాలు పేర్కొన్నాయి.

## హామీల అమలుకే నిధులు లేవు..

- మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడివి?
- టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు



హైదరాబాద్, మార్చి 22: మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు స్పష్టం చేశారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూల్చి వేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడలోని ఓ హోటల్‌లో మూసీ పునరుజ్జీవం - వాస్తవాలు అంశంపై టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల అమలుకే నిధులు లేవంటున్నారని.. మరి మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూసీ నది ప్రక్షాళన అంశంపై ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతల వైఖరి తెలియజేశారన్నారు. గతంలో తాము గండిపేట నీళ్లు తాగుతున్నామని గొప్పగా చెప్పుకునే వాళ్లమని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ జనాభా పెరుగుతోందని తెలిపారు. రాను రాను మంచినీరు కలుషితమవుతున్నాయని చెప్పారు. అన్ని నాలాలు పొంగుతుంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మూసీ నది మిగతా 4లో..

### మూడో అంతస్తు బాల్కనీ కూలిపోయి..
## తండ్రి, కొడుకు దుర్మరణం

- వారిని మరమ్మతుల కోసం పిలిపించుకున్న యజమాని
- మాట్లాడుకుంటుండగా ప్రమాదం

ఇంటి యజమానికి తీవ్రగాయాలు

### నేను పార్టీ నుంచి వెళ్లిపోయేందుకు
## రేవంత్‌రెడ్డే కారణం..

### జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



జగిత్యాల, మార్చి 22 : ఆత్మగౌరవానికి విలువలేని కాంగ్రెస్ పార్టీతో ప్రయాణం చేయడం సాధ్యం కాదని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాటిపర్తి జీవన్‌రెడ్డి స్పష్టంచేశారు. 20 నెలలుగా పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు మానసిక క్షోభకు గురిచేశాయని ఆవేదనచెందారు. ఈ క్రమంలోనే ఈ నెల 25న ఆ పార్టీ సభ్యత్వానికి, ఏఐసీసీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. పదేండ్లపాటు ప్రతిపక్షంలో మొక్కవోని దీక్షతో పోరాటం చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తే.. ఇతరులను అందలం ఎక్కించి, కార్యకర్తలు, నాయకుల మనోభావాలను దెబ్బతీయడం బాధాకరమని వాపోయారు. మున్సిపల్ ఎన్నికల్లో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో.. ఫిబ్రవరి 16నే కాంగ్రెస్‌లో కొనసాగడం ఇబ్బందికరంగా ఉందని ప్రకటించానని గుర్తుచేశారు. 40 ఏండ్లుగా పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరంగానే ఉందని చెప్పారు. పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా కొనసాగుతూనే ప్రజల పక్షంలోనూ అంతే నిబద్ధతతో నిలబడ్డానని తెలిపారు. ప్రజల కోసం అధికార పార్టీలో ఉండి కూడా పోరాటం చేసినట్టు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### కాంగ్రెస్‌ను బీసీలు
## క్షమించరు!



- హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్
- కులవృత్తులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- ఏటా 20వేల కోట్ల హామీని మరచిన సీఎం రేవంత్
- బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నారు
- కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం ఎప్పటికీ నమ్మదు
- భవిష్యత్తులో కాంగ్రెస్‌ను బీసీలు లేకుండా చేస్తరు
- బీసీలకు నాడు కేసీఆర్ ఎంతో ప్రాధాన్యమిచ్చారు
- బీఆర్ఎస్ మాజీ మంత్రి వీ శ్రీనివాసగౌడ్

హైదరాబాద్, మార్చి 22: 'బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. వారి ఓట్లతోనే గెలిచారు. కానీ, వార్షిక బడ్జెట్‌లో అదే బీసీలను కాంగ్రెస్ పాలకులు విస్మరించారు. రూ.3 కోట్లకు పైగా తెచ్చిన తాజా బడ్జెట్‌లో కులవృత్తుల ప్రస్తావనే లేకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారు. అలాంటి కాంగ్రెస్‌ను భవిష్యత్తులో బీసీ సమాజం క్షమించబోదు' అని మాజీ మంత్రి వీ శ్రీనివాసగౌడ్ హెచ్చరించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏటా బీసీలకు రూ.20 వేల కోట్ల బడ్జెట్ హామీని కాంగ్రెస్ పాలకులు మరచారని మిగతా 4లో..

# నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

- 25 నుంచి పద్దులపై చర్చించనున్న అసెంబ్లీ
- రెండు బిల్లులను ప్రవేశపెట్టనున్న సర్కారు



హైదరాబాద్, మార్చి 22 : శాసనసభ, శాసనమండలిలో సోమవారం నుంచి రాష్ట్ర బడ్జెట్‌పై సాధారణ చర్చ జరగనుంది. 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ నెల 20న శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. రంజాన్ పండుగ సందర్భంగా రెండు రోజుల విరామం అనంతరం సోమవారం ఉభయ సభలు పునఃప్రారంభం కానున్నాయి. సోమ, మంగళవారాల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ చేపట్టనున్నారు. బుధవారం పద్దులపై చర్చ ప్రారంభం కానుంది. కాగా, సోమవారం శాసనసభలో రెండు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రశ్నోత్తరాల సమయం అనంతరం

## ఆర్టీసీ విలీనం ఊసెత్తని బడ్జెట్!

- నిధులు కేటాయించని మంత్రి
- ఎదురుచూపులకు నిరాశే
- బకాయిలు, రాయితీలకూ డబ్బుల్లేవ్
- ఇప్పటికే 3వేల కోట్లకు అప్పులు
- మండిపడుతున్న కార్మికులు మిగతా 2లో..



## బడ్జెట్ కేటాయింపులపై బీఆర్ఎస్ ఆగ్రహం..




- ప్రజలకు మట్టుండిచెయ్యి చూపించారంటూ మండిపాటు..

హైదరాబాద్, మార్చి 22: ఈనెల 20న తెలంగాణ బడ్జెట్-2026ను కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.3.24లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే, ఈ బడ్జెట్ కేటాయింపులపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యోగులు, నిరుద్యోగులు సహా మహిళలకు మట్టుండిచెయ్యి చూపించారని ఆగ్రహించారు. గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికీ సరైన నిధులు కేటాయించలేదని విమర్శలు గుప్పించారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ సైతం బడ్జెట్ కేటాయింపులపై మరోసారి విమర్శలు గుప్పించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని, డిక్లరేషన్లకు పాతర వేశారని, సంక్షేమ పథకాలకు సమాధి కట్టారంటూ మండిపడింది. మోసకారి కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీయాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మహిళలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు, తులం బంగారం ఇస్తామని గుండు సున్నా కేటాయించారంటూ బీఆర్ఎస్ ఆగ్రహించింది. రైతన్నలను దగా చేశారని.. రూ.15వేల రైతు భరోసా, రూ.500పంట బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారంది. కౌలు రైతులు, రైతు కూలీలకూ మిగతా 4లో..

## జనసేన ఎమ్మెల్యే బాలరాజుకు సైబర్ నేరగాళ్ల టోకరా..

### బ్యాంకు ఖాతా నుంచి భారీగా నగదు లూటీ



హైదరాబాద్, మార్చి 22: సైబర్ నేరగాళ్లు సామాన్యులతోపాటు వ్యాపారులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారు. తాజాగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన నేత చిర్రి బాలరాజుకు టోకరా ఇచ్చారు. ఆయన బ్యాంకు ఖాతా నుంచి భారీ మొత్తంలో నగదును కాజేశారు. ఈ ఘటనపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎమ్మెల్యే బాలరాజు మొబైల్‌కు ఆర్టీఏ చలానా చెల్లించాలంటూ ఓ మేసేజ్ రావడంతో అందులో ఉన్న లింక్‌ను ఆయన నిజమైనదని భావించి క్లిక్ చేశారు. ఆ లింక్ ద్వారా ఆయన ఫోన్‌లో ఓ మాల్వేర్ యాప్ ఇన్‌స్టాల్ అయింది. అది క్లిక్ చేసిన కొద్దిసేపటికే జంగారెడ్డిగూడెంలోని ఇండస్‌ఇండ్ బ్యాంకులో ఉన్న ఆయన ఖాతా నుంచి సుమారు రూ.12 లక్షలు విత్‌డ్రా అయ్యాయి.ఖాతా నుంచి నగదు డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో షాక్‌కు గురైన ఎమ్మెల్యే బాలరాజు వెంటనే అప్రమత్తమయ్యారు. ఆయన జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, సైబర్ నేరగాళ్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఐపీ అడ్రస్ ట్రాకింగ్ వంటి సాంకేతిక పద్ధతుల ద్వారా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి రాజీనామాకు ముహూర్తం ఫిక్స్..!



హైదరాబాద్, మార్చి 22: కాంగ్రెస్సీ నియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆ పార్టీకి రాజీ నామా చేయడం ఖాయమైపోయినట్లు సమాచారం. నాలుగు దశాబ్దాల తన కాంగ్రెస్ ప్రయాణానికి పులిస్టాప్ పెట్టేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈనెల 25న రాజీనామా చేయనున్నారు. 27వ తేదీ నుండి గ్రామాల బాట కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిసింది. కాం గ్రెస్ పార్టీలో తనకు జరిగిన అన్యాయం గురించి ప్రజలకు వివరి ంచి, పార్టీ మార్పుపై ప్రజాభిప్రాయం సేకరించనున్నారు. కాగా, మంత్రులు చెప్పినా, హైకమాండ్ వద్దన్నా జీవన్ రెడ్డి రాజీనామాకే సిద్ధప డ్డారు. నిన్న రాష్ట్ర మంత్రులు జీవన్ రెడ్డిని కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ, ఆయన తన మనసులోని మాటను వారికి స్పష్టంగా తెలియజేశారు.సారీ.. శ్రీధర్. ఆత్మాభిమానం చంపుకొని, గౌరవాన్ని వదులుకొని కాంగ్రెస్‌లో కొనసాగలేను.మీకో దండం. మీ పార్టీకో దండం. ఇంతదూరం వచ్చి నన్ను కలిసినందుకు ధన్యవా దాలు.పార్టీలో కొనసాగడం మాత్రం ఇక జరిగే పనికాదంటూ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి మంత్రు లకు స్పష్టంచేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కు మార్, ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం శనివారం జగిత్యాలలోని జీవన్‌రెడ్డి నివాసానికి వచ్చి గంటకుపైగా ఆ యనతో చర్చలు జరిపారు. బీఆర్ ఎస్ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, 20 నెలల క్రితం సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో జీవన్‌రెడ్డికి ప్రాధాన్యత తగ్గిపోవడం, పార్టీ ఫిరాయించి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు అధిష్ఠానం, సీఎం రేవంత్ మద్దతు పలుకడంతో జీవన్‌రెడ్డి మానసిక వేదనకు గురవుతూ వస్తున్నారు.

## పంజాబ్‌లో సీనియర్ అధికారి ఆత్మహత్య..



### మంత్రిపై కేసు నమోదు.. పదవికి రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 22: పంజాబ్‌లో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారి గగన్‌దీప్ సింగ్ రంధావా ఆత్మహత్య కేసు ఆ రాష్ట్ర మంత్రి లల్జీత్ సింగ్ భుల్లర్ మంత్రి పదవిని ఊడగొట్టింది. మంత్రి లల్జీత్ సింగ్ వేధింపుల కారణంగానే ఒత్తిడి తట్టుకోలేక తాను ఆత్మ హత్య చేసుకుంటున్నానని సదరు అధికారి తన సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. దాంతో ఆయన భార్య ఉపిందర్ కౌర్ రంజిత్ అవెన్యూ పోలీస్‌స్టేషన్‌లో మంత్రిపై ఫిర్యాదు చేసింది. మంత్రి లల్జీత్ సింగ్ భుల్లర్, ఆయన తండ్రి సుఖ్‌దేవ్ సింగ్ భుల్లర్, మంత్రి పీఏ తన భర్తను శారీరకంగా, మానసికంగా వేధించారని కౌర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ ముగ్గురు కలిసి వేధింపులతో తన భర్తను ఆత్మహత్య చేసుకునే స్థితికి తీసుకెళ్లారని ఆరోపించారు. ఉపిందర్ కౌర్ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దాంతో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్.. నిష్పాక్షిక విచారణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయాలని మంత్రి లల్జీత్‌సింగ్‌ను ఆదేశించారు. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. రంధావా ఆత్మహత్య పంజాబ్ రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేపింది.ఈ ఘటనపై ప్రతిపక్షాలైన కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ తీవ్రంగా స్పందించాయి. ఇది ప్రభుత్వ వైఫల్యమని, నిజాయతీపరుడైన అధికారి రాజకీయ వేధింపులకు బలయ్యారని విమర్శించాయి. అయితే ఇవి నిరాధార ఆరోపణలని, రాజకీయ కుట్రలో భాగమని మంత్రి వర్గీయులు ఖండిస్తున్నారు. అధికారి ఆత్మహత్యపై విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందని, దోషులు ఎంతటివారైనా చట్టం ముందు నిలబెడతామని సీఎం భగవంత్ మాన్ హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ విలీనం ఊసెత్తని బడ్జెట్!

- నిధులు కేటాయించని మంత్రి
- ఎదురుచూపులకు నిరాశే
- బకాయిలు, రాయితీలకూ డబ్బుల్లేవ్
- ఇప్పటికే 3వేల కోట్లకు అప్పులు
- మండిపడుతున్న కార్మికులు



హైదరాబాద్, మార్చి 22: ఆర్టీసీ ఉద్యోగుల ఎన్నో ఏండ్ల కల.. కలగానే మిగిలిపోనున్నదా? ఆర్టీసీని, ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి ఈ ఏడాది కూడా ప్రభుత్వానికి మనసు రావడం లేదా? మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్తే.. కాం గ్రెస్ ప్రభుత్వం ఆ కలను కల్ల చేసేందుకు ప్రయత్నిస్తున్నదా? అంటే అవుననే అంటున్నారు ఆర్టీసీ కార్మికులు. నాడు ముఖ్యమంత్రిగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను స్వయంగా విన్న కేసీఆర్.. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసే అంశంపై సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. అసెంబ్లీలో బిల్లు పెట్టారు. ఉభయసభల్లో ఆ బిల్లును పాస్ చేయించి, గవర్నర్ వద్దకు పంపారు. నాటి గవర్నర్ ఆ బిల్లును ఆమోదించకపోతే.. ఆర్టీసీ కార్మికులు, యాజమాన్యాన్ని రాజ్‌భవన్‌కు పంపి ఆ బిల్లుకు ఆమోదం తెలిపేలా కృషి చేశారు. చివరికి అపాయింటెడ్ డే కూడా ప్రకటిస్తే.. ఎన్నికల కోడ్ ఆ కార్యాన్ని అడ్డుకున్నది. అప్పుడే 'కేసీఆర్ చేసిందేంది? మేమే అపాయింటెడ్ డే ప్రకటిస్తాం. ఆర్టీసీని విలీనం చేస్తాం' అంటూ మ్యానిఫెస్టోలో ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు రెండున్నరేండ్లు గడిచినా ఆ ఊసే ఎత్తడం లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ బడ్జెట్‌లోనైనా అధికంగా నిధులు కేటాయించి ఆర్టీసీని విలీనం చేస్తారేమోనని ఆశించిన కార్మికులకు ఈసారి కూడా మొండిచెయ్యే ఎదురైంది.

ప్రతినెలా రూ.500 కోట్లు అవసరం.. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుకునే మార్గాలు తెలియకపోవడంతో ఆర్టీసీ విలీనం దాదాపుగా ఆగిపోయిందని స్వయంగా ఆ సంస్థ వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి. ఆర్టీసీ విలీన ప్రక్రియ నానాటికీ ఆలస్యమవుతుండటంతో కార్మిక సంఘాల నేతలు రెండోసారి సమ్మె సైరన్ మోగించారు. అపాయింటెడ్ డే ప్రకటిస్తే.. ఆ నెల నుంచి ప్రతినెలా అదనంగా ప్రభుత్వానికి రూ.500 కోట్ల వరకూ అవసరం అవుతుందని నిపుణులు చెప్తున్నారు. అంత ఆర్థిక భారాన్ని మోసే స్థితి ప్రభుత్వానికి లేకపోవడంతో.. ఈ విలీన ప్రక్రియను ప్రస్తుతం పక్కన పెట్టినట్టు తెలిసింది. ఆర్టీసీ నుంచి వచ్చే ఆదాయం ప్రతినెలా రూ.300 కోట్లకు మించకపోవడంతో ఆ సంస్థకు నిధులు ఇవ్వడమే దండగనే కోణంలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో ఆర్టీసీకి మహాలక్ష్మి ఉచిత ప్ర యాణం కింద ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్ తప్ప.. ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయిం చలేదు. ఆర్టీసీకి ప్రభుత్వం గత మూడు బడ్జెట్‌లలో ఒక్క రూపాయి కూడా ఆర్థికంగా సహకారం అందించకపోవడంతో అది అప్పులు ఊబిలో కొట్టుమిట్టాడుతున్నది. ఇప్పటికే సుమారు రూ.3వేల కోట్ల వరకూ అప్పులు చేసింది. విడుతల వారీగా చేసిన అప్పులకు కూడా ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో.. వాటిని తీర్చుకునే భారం ఆర్టీసీనే మోస్తున్నది. ఈ అప్పులకు తోడు మహాలక్ష్మి పథకా నికి ప్రభుత్వం నుంచి ప్రతినెలా రావాల్సిన బకాయిలు రూ.2,500 కోట్ల వరకు పెండింగ్ ఉన్నాయి. అవి కూడా విడుదల చేయలేదు. దీంతోపాటు 666 కొత్త బస్సుల కొనుగోలుకు రూ.241.37 కోట్లు కావాలి.. వాటికి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఆర్టీసీకి ఎలక్ట్రిక్ బస్‌లు వస్తుండటంతో ఇక కొత్త బస్సుల కొనుగోళ్లు లేవని స్పష్టమవుతున్నది. రుణాల చెల్లింపులకు రూ.855.01 కోట్లు అవసరం కాగా.. ఆ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ప్రభుత్వం ఆర్టీసీకి రుణాల కింద ఏటా రూ.900 కోట్లు కేటాయించింది. కొత్తగా బస్ డిపోలు, బస్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.406 కోట్లు అవసరం కాగా.. వాటిని కూడా ప్రభు త్వం పట్టించుకోలేదు. దీంతో జర్నలిస్టులు, విద్యార్థులు, దివ్యాంగుల బస్‌పాస్‌ల రాయితీల భారం కూడా ఆర్టీసీపైనే పడనున్నది. ప్రభుత్వం ఆర్టీసీకి నిధులు ఇవ్వకపోవడం దారుణం. బడ్జెట్‌లో ఆర్టీసీని విస్మరించడమంటే.. కార్మికులను అవమానించడమే. కేవలం మహాలక్ష్మి పథకానికి మాత్రమే డబ్బులు కేటాయించి.. మిగతా బస్‌పాస్‌ల రాయితీ డబ్బులు కూడా ఆర్టీసీపైనే వేయడం దారుణం. అప్పులు, వాటి వడ్డీలకు కూడా నిధులు కేటాయించలేదు. ఈ బడ్జెట్‌లో ఆర్టీసీ విలీనం గురించి ప్రస్తావిస్తారేమోనని ఆశించాం. అందులోనూ నిరాశపర్చారు. ఇక సమ్మె అనివార్యమని తెలుస్తున్నది. ప్రభుత్వం రివైజ్డ్ బడ్జెట్‌లోనైనా రూ.7,300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వాలి. అన్ని రాయితీలు, అప్పులుతీర్చేందుకు తక్షణమే ఆర్టీసీకి రూ.15వేల కోట్లు మంజూరు చేయాలి.

# కాంగ్రెస్ నేతలను ఊరూరా నిలదీయండి

- రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో బీసీలకు కాంగ్రెస్ సర్కార్ తీరని ద్రోహం
- రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్లలో ఒక్క హామీనీ నిలబెట్టుకోలేదు
- కాంగ్రెస్ పాలనలో చేసిన ఖర్చు కేవలం 5 వేల కోట్లు మాత్రమే
- గత బీఆర్‌ఎస్ హయాంలోనే బీసీలకు సముచిత న్యాయం
- సమావేశంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఎల్ రమణ వెల్లడి



హైదరాబాద్, మార్చి 22: 'బడుగు వర్గాలకు కాంగ్రెస్ సర్కార్ తీరని ద్రోహం చేసింది. తాజాగా రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో బీసీల ఆశలను అడియాశలు చేసింది. ఈ అన్యాయంపై ఊరూరా కాంగ్రెస్ నాయకులను బీసీలు నిలదీయాలి' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఎల్ రమణ పిలుపునిచ్చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'రాష్ట్ర బడ్జెట్-బీసీల వాటా' అనే అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.తొమ్మిదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం దక్కిందని గుర్తుచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలిచ్చిన కాంగ్రెస్.. తొలి బడ్జెట్‌లో రూ.9 వేల కోట్లు, రెండో విడతలో రూ.11 వేల కోట్లు, తాజాగా రూ.12,500 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నదని పేర్కొన్నారు. కానీ, ఈ రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో కేటాయించిన ఆ నిధులు కూడా ఖర్చు పెట్టకుండా కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టిందని విమర్శించారు. అదే బీఆర్‌ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో బీసీలకు కేటాయించిన బడ్జెట్‌లో 63 శాతానికి పైగా నిధులు ఖర్చు చేసినట్టు తెలిపారు.రాష్ట్రంలో ఆదాయాన్ని, సంపదను సృష్టిస్తాం, పేదలకు పంచుతాం.. అని సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, కానీ ఆ నిధులన్నింటినీ ఇతర మార్గాలకు మళ్లిస్తుండటంతో, వారి పాలనలో బీసీల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాలకు ఆర్థిక చేయూతను అందించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన మోసంపై బడుగు వర్గాలు గ్రామ గ్రామాన ఆ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రెండున్నరేండ్ల తన పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని, బడ్జెట్ సమావేశాల్లో ఇచ్చిన హామీలపై చర్చించాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ కృషి ఫలితమే 'నర్మెట పరిశ్రమ'

- నాడు ఆయిల్‌పామ్ వద్దన్నోళ్లే.. నేడు ముద్దంటున్నరు
- అప్పుడు వడ్లు కొనాలన్నోళ్లు ..ఇప్పుడు వరి వద్దంటున్నరు
- కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్, మార్చి 22: 'మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఫలితంగానే సిద్దిపేట జిల్లా నర్మెట ఆయిల్‌పామ్ పరిశ్రమ నేడు అందుబాటులోకి వచ్చింది. నాడు ఆయిల్‌పామ్ సాగు వద్దన్నవాళ్లే.. నేడు ముద్దంటున్నారు. నాడు వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినవాళ్లే.. నేడు వరి సాగు చేయొద్దని చెప్తున్నారు' అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. 16 నెలల్లో ఈ ప్రభుత్వం నర్మెట పరిశ్రమను పూర్తిచేస్తే, వనపర్తి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఎందుకు పూర్తి చేయలేదు? అని నిలదీశారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ విస్తరణకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సహకారం, వ్యవసాయ మంత్రిగా తన కృషి ఎంతో ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులకు కాంగ్రెస్ సరార్ రిబ్బన్ కటింగులు చేస్తున్నదని ఎద్దేవా చేశారు. ఇక్రిశాట్ ఎవరు స్థాపించారో, ఎప్పుడు స్థాపించారో, ఎకడ ఉందో తెలియని ముఖ్యమంత్రి, అది అమెరికా సంస్థ అని పేర్కొనడం ఆయన తెలివి తక్కువతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతుభరోసా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి, ఇప్పుడు రూ.12 వేలకు కుదించడమే కాకుండా ఇప్పటికే రెండుసార్లు ఎగ్గొట్టారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎకరాలోపు ఉన్న రైతులకు మాత్రమే రైతుభరోసా ఇచ్చి, మిగతావాళ్లకు తరువాత చూద్దామన్నట్టు వ్యవహరించడం సరికాదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్యారెంటీ లేదని, ఇచ్చిన హామీలు మరచి రైతులను వేధిస్తున్నదని నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.

## విదేశీ స్కూళ్లకు రెడ్‌కార్పెట్ దారుణం : టీఎస్ యూటీఎఫ్

హైదరాబాద్, మార్చి 22: విదేశీ స్కూళ్లు, విద్యాలయాలకు రెడ్‌కార్పెట్ పరచడాన్ని టీఎస్ యూటీఎఫ్ తప్పు బట్టింది. యూకేకు చెందిన ప్రైవేట్ పాఠశాలలను ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. విదేశీ స్కూళ్లతో అధికారులు చర్చలు జరిపి ఆహ్వానించడంపై సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి విస్మయం వ్యక్తంచేశారు. ఇలాంటి చర్యలు మానుకొని సర్కార్ బడుల బలోపేతంపై దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశాన్ని శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా చావ రవి సర్కార్ తీరును తప్పుబట్టారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ స్కూళ్లను ఆహ్వానిస్తున్నారని ప్రశ్నించారు. ప్రాథమిక బడుల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి తరగతులు ప్రారంభించాలని సూచించారు. ఈనెల 29న అలంపూర్‌లో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ వెల్లడించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు దుర్గాభవాని, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, సత్యానంద్ పాల్గొన్నారు.

## గణపతిది ముమ్మాటికి రేవంత్ సర్కారు చేసిన హత్యనే : కేటీఆర్



హైదరాబాద్, మార్చి 22: రైతు తుడుం గణపతిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(ఖు=) ఆరోపించారు. గణపతి ఆత్మహత్యపై ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. రాష్ట్రంలో రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు గత నవంబర్ 18న నేను స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తుచేశారు. అంతకు ముందురోజే మీడియాతో ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి తన కష్టాలు చెప్పుకుంటూ కళ్లనీళ్ల పర్యంతం అయ్యాడు. నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా తన సోయాబీన్ పంటను కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య


### యాదాద్రి భువనగిరి జిల్లా రాయిపల్లిలో ఘటన

ఆత్మకూరు (ఎం), మార్చి 22 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లికి చెందిన రైతు నాతి మల్లయ్యగౌడ్ (57) అప్పులబాధతో ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్యకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయంతోపాటు గీత వృత్తిని కొనసాగిస్తున్నాడు. తన కూతురు పెండ్లితోపాటు పంట పెట్టుబడుల కోసం అప్పు చేశాడు. చేతికొచ్చిన వరి పంట ఎండిపోవడంతో అప్పు ఎలా తీర్చాలని ఆవేదనకు గురయ్యాడు. మొత్తం రూ.20 లక్షల అప్పు తీర్చే మార్గంలేక శనివారం తన వ్యవసాయ బావి వద్ద పురుగులమందు తాగాడు. గమనించిన తోటి రైతులు హైదరాబాద్‌లోని గాంధీ ధవాఖానకు తరలించగా చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ హనుమంతు తెలిపారు.

## కమీషన్ల కోసం సీఎం కకుర్తి!

### ఏ పనికైనా 10 శాతం ఇవ్వాల్సిందే

### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



హైదరాబాద్, మార్చి 22: రాష్ట్రంలో ప్రజాపాలనను గాలికి వదిలేసి కమీషన్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి కకుర్తి పడుతున్నారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితతో కలిసి ఆమె మాట్లాడారు.దేశంలో ఇప్పటివరకు ఏ సీఎం చేయనంత అవినీతి రేవంత్‌రెడ్డి చేశారని పేర్కొన్నారు. చిన్నచిన్న కాంట్రాక్టుల్లో కూడా 10 శాతం నుంచి 12 శాతం కమీషన్లు తీసుకొని బిల్లులు మంజూరు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదని చెప్పారు.

## బడ్జెట్‌లో గిరిజనులను విస్మరించిన సర్కార్

### ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

హైదరాబాద్, మార్చి 22: కాంగ్రెస్ ప్రభు త్వం బడ్జెట్‌లో గిరిజనులకు మొండిచెయ్యి చూపిందని ట్రైకార్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఇస్లావత్ రాందందర్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా హాలియాలో నాగార్జునసాగర్ నియోజకవర్గ గిరిజన నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేవెళ్లలో డిక్లరేషన్ ఇచ్చారని గుర్తుచేశారు.అటవీ భూములకు పట్టాలు, మైదాన ప్రాంతంలోని ఐదు జిల్లాల్లో ఐటీడీఏను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిదని మండిపడ్డారు. రాష్ట్రంలో 60 లక్షల మంది గిరిజన ఓటర్లు ఉండగా.. మంత్రివర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించకపోవడం బాధాకరమని చెప్పారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించిన గిరిజనులే రేపు కాంగ్రెస్‌ను బొందపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల అరిగోస



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**
ఎల్లారెడ్డిపేట, మార్చి 22: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారని పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాద్యక్షుడు వర్స కృష్ణహరితో కలిసి మాట్లాడారు. రెండేండ్ల నుంచి రైతు భరోసా ను ఎగొట్టేందుకు సకల ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నదని ధ్వజమెత్తారు రైతు భీమా విశయంలో ఎల్ఐసీ ప్రీమియం చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. యూరియా కోసం తెచ్చిన ఫర్టిలైజర్ యాప్‌తో నిరక్షరాస్యులు యూరియా దొరక్క అరిగోస పడుతున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ అని చెప్పి అరకొర రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి దాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. వర్స కృష్ణహరి మాట్లాడుతూ ప్రభుత్వం మారి రెండున్నరేండ్లు గడిచినా పేద ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరుగ్యారంటీల ఊసు లేకుండా అమలు చేయమనే సంకేతమిచ్చాడని విమర్శించారు. ప్రవేశపెట్టిన పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సొంత లాభం చేకూర్చేవిగా చూసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అందె సుభాశ్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని రైతులు, ప్రజలకిచ్చిన హామీలను ఎగ్గొట్టేలా బడ్జెట్ ఉందని హామీలు అమలు చేయక పోతే ప్రజలతో కలిసి ఎక్కడికక్కడ నిలదీస్తామని నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఇక్కడ సర్పంచ్‌లు ఎన్గందుల నర్సింలు, అజ్మీరా తిరుపతినాయక్, అజ్మీరా రాజునాయక్, ఉపసర్పంచ్‌లు బందారపు బాల్‌రెడ్డి, మందాటి రాము, నాయకులు ఎడ్ల సందీప్, మురళీమోహన్, బట్టు రాజు, రాజునాయక్, సుధాకర్‌రావు, అందె సురేశ్, గుండాడి వెంకట్‌రెడ్డి, పందిర్ల పర్శరాములు, జుబేర్ లింగాల సందీప్ తదితరులు ఉన్నారు.

## అందరూ కలిసి ప్రజల అభివృద్ధి కోసం పని చేయాలి



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**
సిరిసిల్ల పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ మరియు వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన కాంగ్రెస్ సీనియర్ నేత రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ గారు, సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కట్కం మృత్యుంజయం గారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గారు ముఖ్య వ్యాఖ్యలు చేశారు. జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ గారి ప్రగతిశీల ఆలోచనలతో ప్రేరణ పొందుతూ, గ్రామ స్థాయి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరూ కలిసి ప్రజల అభివృద్ధి కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అనుభవం ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానిస్తూ, వారికి పార్టీ తరపున ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కొన్ని ప్రాంతాలు వెనుకబడ్డాయని విమర్శించారు. ముఖ్యంగా సిరిసిల్ల పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి లోపించిందని పేర్కొన్నారు. గంభీరావుపేట వంటి మండలాలు పూర్తిగా వెనుకబడిపోయాయని, దీనికి గత పాలకులే బాధ్యులని అన్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని, రైతులు, బలహీన వర్గాలు, కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ బలపర్చడం కోసం వర్కర్లు, నాయకులు కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రతి వార్డ్, ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.

## మూడో అంతస్తు బాల్కనీ కూలిపోయి.. తండ్రి, కొడుకు దుర్మరణం

**వారిని మరమ్మతుల కోసం పిలిపించుకున్న యజమాని**

**మాట్లాడుకుంటుండగా ప్రమాదం**

**ఇంటి యజమానికి తీవ్రగాయాలు**

**హైదరాబాద్, మార్చి 22:**
ఆ ఇద్దరు తండ్రీకొడుకులను మృత్యువు వెంటాడింది. దాదాపు 25 ఏళ్ల క్రితం నిర్మించిన భవనంలో విద్యుత్తు మరమ్మతులు చేసేందుకుగాను యజమాని పిలిస్తే కాంట్రాక్టు మాట్లాడుకునేందుకు వెళ్లారు. యజమాని వారిని తీసుకొని భవనం మూడో అంతస్తుకు వెళ్లాడు. అక్కడ.. పైన కాంక్రీటు, కింద ఐరన్‌తో కూడి బాల్కనీ స్లాబ్ వద్ద ముగ్గురు నిల్చుని మాట్లాడుకుంటున్నారు. అయితే కాళ్ల కింద నేల కుంగినట్లుగా ఒక్కసారిగా బాల్కనీ స్లాబ్ కూలిపోయింది. ముగ్గురూ నేరుగా కిందపడ్డారు. ఈ ఘటనలో తీవ్రగాయాలై తండ్రీకొడుకులు దుర్మరణంపాలయ్యారు. భవన యజమాని తీవ్రంగా గాయపడ్డాడు. పంజాగుట్టలో ఈ ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... బేగంపేట మెథడిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న ద్వారకా ప్రసాద్.. తన ఇంట్లో విద్యుత్తు, ఇతర మరమ్మతులు చేసేందుకు సీతారాంబాగ్‌కు చెందిన కంట్రాక్టర్లు, తండ్రీకొడుకులైన దేవీదాస్, వివేక్‌ను పిలిపించాడు. వారిద్దరు21న ద్వారకా ప్రసాద్ ఇంటికొచ్చారు. భవనంమూడోఅంతస్తులోని బాల్కనీలో నిల్చుని ముగ్గురు మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో,బాల్కనీ స్లాబ్ అకస్మాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు కిందపడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో దేవీదాస్, వివేక్ అక్కడికక్కడేమృతి చెందారు. ఇంటి యజమాని ద్వారకా ప్రసాద్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆయన్ను చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఓఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల సమీప బంధువు నవీన్ ధర్మశాల ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# బడ్జెట్‌లో బీసీలకు మొండిచెయ్యి!

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఒక బూటకం
- బడ్జెట్‌ను బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతరులు మెచ్చుకోవడం సిగ్గుచేటు
- మీడియా సమావేశంలో పలువురు బీసీ నేతల తీవ్ర మండిపాటు



**హైదరాబాద్, మార్చి 22:** రాష్ట్రంలో 55 శాతం ఉన్న బీసీలకు తాజా వార్షిక బడ్జెట్‌లో మరోసారి సీఎం రేవంత్‌రెడ్డి నయవంచనతో మొండిచెయ్యి చూపారని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్‌లో బీసీలకు కేటాయింపులు ఏ మూలకు సరిపోవని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించి సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, మూడేండ్లుగా దగా చేస్తున్నదని మండిపడ్డారు. గత మూడు బడ్జెట్లలో రూ.60 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి, రూ.31,005 కోట్లు కేటాయించిందని, దానిలో కేవలం రూ.5,568 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. బడ్జెట్‌పై బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఈ బడ్జెట్ బీసీలకు ఘనమైనదని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ హయాంలోనే మేలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2023 వరకు రూ.44, 975.61 కోట్లు కేటాయించిందని, అందులో 26,444.74 కోట్లు అంటే 59.24 శాతం ఖర్చు చేసిందని గుర్తుచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలకు విడనాడి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఏటా 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీసీలు రాబోయే రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంటలెక్చుల్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్‌లు అంబాల నారాయణగౌడ్, అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, దుర్గయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారానికి ఆశపడితే గోసపడుతం

- ఎక్స్‌గ్రేషియాపై ద్వంద్వ వైఖరి
- ఇల్లుకు ఇల్లు, టీడీఆర్ పేరిట కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ డ్రామా
- కలిసికట్టుగా పోరాడితేనే మూసీ బాధితులకు న్యాయం
- మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బాధిత నివాసితుల నిరసన
- మూసీ జన ఆందోళన్, బస్తీ జేఏసీ ప్రతినిధుల మద్దతు




**హైదరాబాద్, మార్చి 22:**
భూమికి భూమి.. ఇల్లుకు ఇల్లు పరిహారంగా ఇస్తామంటూ ప్రభుత్వం చెప్తున్న మాటలు విని ఆశపడితే గోసపడుతామని సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్ సూచించారు. మూసీ పునరుజ్జీవనం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌వాసులు ఆదివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఓ వైపు పరిహారం ఇస్తామని సీఎం రేవంత్ వివిధ సందర్భాల్లో చెప్తుం టే.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మాత్రం ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్ టీడీఆర్ ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. మధు పార్క్‌లో వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల వారంతా ఒక కుటుంబంలా నివసిస్తున్నామని, అందరం కలిసి కట్టు గా ప్రభుత్వం పెట్టే ప్రలోభాలకు లొంగకుండా ఇండ్లు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇండ్లను కాపాడుకోవడమే మనం పొందే పరిహారమని స్పష్టంచేశారు. నిరసనకు మూసీ జన ఆందోళన్, తెలంగాణ బస్తీ జేఏసీ ప్రతినిధులు మద్దతు తెలిపారు. మూసీ జన ఆందోళన్ ప్రతినిధులు జీవన్‌కుమార్, సంజ య, సంజీవ్ తదితరులు మధుపార్క్ నివాసితులే కాదు మూసీకి ఇరువైపులా ఉన్న బాధితులంతా ఐక్యంగా ఉంటేనే న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. ఇది ఒక్క అపార్ట్‌మెం ట్, ఒక్క బస్తీ సమస్య కాదని మొత్తం మూసీ పరీవాహక ప్రజల సమస్య అని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మూసీ పరీవాహకంలోని ఇండ్లను కూల్చేందుకు ఉమ్మడిగా ప్రయత్నిస్తున్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ బస్తీ జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ కోరారు. నిరసనలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ చక్రపాణి, జర్నలిస్టు తులసీ చందు, ఉద్యమకారుడు విఠల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల అరిగోస

**మాజీ జెడ్పీటీసీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**
ఈ రోజు ఏల్లారెడ్డిపేట మండలంలో మాజీ జెడ్పీటీసీ కార్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారని ఎతీం నాయకులు విమర్శించారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో బీఆర్ఎస్ మండలాద్యక్షుడు వర్స కృష్ణహరి మాట్లాడారు. రెండేండ్ల నుంచి రైతు భీమా విశయంలో ఎల్ఐసీ ప్రీమియం చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. యూరియా కోసం తెచ్చిన ఫర్టిలైజర్ యాప్‌తో నిరక్షరాస్యులు యూరియా దొరక్క అరిగోస పడుతున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ అని చెప్పి అరకొర రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి దాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. వర్స కృష్ణహరి మాట్లాడుతూ ప్రభుత్వం మారి రెండున్నరేండ్లు గడిచినా పేద ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరుగ్యారంటీల ఊసు లేకుండా అమలు చేయమనే సంకేతమిచ్చాడని విమర్శించారు. ప్రవేశపెట్టిన పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సొంత లాభం చేకూర్చేవిగా చూసుకుంటున్నారని ద్వజమెత్తారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అందె సుభాశ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని రైతులు, ప్రజలకిచ్చిన హామీలను ఎగ్గొట్టేలా బడ్జెట్ ఉందని హామీలు అమలు చేయక పోతే ప్రజలతో కలిసి ఎక్కడికక్కడ నిలదీస్తామని నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఇక్కడ సర్పంచ్‌లు ఎన్గందుల నర్సింలు, అజ్మీరా తిరుపతినాయక్, అజ్మీరా రాజునాయక్, ఉపసర్పంచ్‌లు బందారపు బాల్‌రెడ్డి, మందాటి రాము, నాయకులు ఎడ్ల సందీప్, మురళీమోహన్, బట్టు రాజు, రాజునాయక్, సుధాకర్‌రావు, అందె సురేశ్, గుండాడి వెంకట్‌రెడ్డి, పందిర్ల పర్శరాములు, లింగాల సందీప్ తదితరులు ఉన్నారు.

**గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



## కమీషన్ల కోసమే పేట-కొడంగల్ ప్రాజెక్టు

**మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 22:** ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీ అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రుల సంక్షేమాన్ని చూసుకుంటూ.. తమకునచ్చిన విధంగా బడ్జెట్ రూపొందించుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్‌లో మీడియాతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకుండా ఎందుకు ప్రభుత్వంలో పెట్టుకున్నారని ప్రశ్నించారు. వ్యవసాయానికి బడ్జెట్‌లో సగానికి పైగా కత్తరించేశారని ఆరోపించారు. రైతుభరోసా ఎకరాకు రూ.12 వేలు ఎకడికి పోయాయని నిలదీశారు. రెండు దఫాలుగా రైతు భరోసా నిధులు జమ చేయలేదని ఆరోపించారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సీడబ్ల్యూసీ అనుమ తులు ఉన్నాయా అని ప్రశ్నించారు. సీఎంరేవంత్ కమీషన్ల కోసమే ప్రాజెక్టు పనులు ప్రారంభించారని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్నప్పటికీ సీఎం మక్తల్-నారాయణపేట రోడ్డును రూ.210 కోట్లతో నాలుగు లేన్ల రోడ్డుగా మారుస్తామని శంకుస్థాపన చేసి.. మూడు నెలలైనా ఇప్పటి వరకు ఎందుకు పనులు ప్రారంభించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి వాకిటి శ్రీహరికి తన అభివృద్ధికి సమయం కేటాయిస్తున్నారు తప్ప.. నియోజకవర్గ అభివృ ద్ధి కోసం శ్రద్ధ చూపడంలేదని ధ్వజమెత్తారు. మత్స్యశాఖకు ఎన్ని నిధులు కేటాయించారు, ఎకడెకడఖర్చు చేస్తారో బహిర్గతం చేయాలని డిమాండ్‌చేశారు.

## రాష్ట్ర బడ్జెట్.. అంకెల గారడీ

**అన్ని వర్గాలను మోసంచేశారు**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**హైదరాబాద్, మార్చి 22:** రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీయేనని, రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసేలా ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధుకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో రూ.3 లక్షల 47వేల కోట్ల అప్పు చేసినా ఒక్క ప్రాజెక్టును కూడా నిర్మించలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్ అంకెల గారడీయేనని అభివర్ణించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర పన్నుల రాబడి రూ.1,11,798 కోట్లు వచ్చినట్టు గత బడ్జెట్‌లో పేర్కొన్న ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి రూ. 1,09,233 కోట్లు వచ్చినట్టు తాజా బడ్జెట్‌లో ప్రకటించడం రాష్ట్ర ఆదాయం పడిపోయిందనడానికి నిదర్శనమని తెలిపారు. తులం బంగారం, మహిళలకు ప్రతినెలా రూ.2,500, ఆరు గ్యారెంటీలకు ఈసారి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని చెప్పారు. గత బడ్జెట్‌లో రూ.56,083 కోట్లు కేటాయించి, తాజా బడ్జెట్‌లో రూ.50,713 కోట్లకే పరిమితం చేసిందని ధ్వజమెత్తారు. ప్రతి స్కూల్‌కు రూ.200 కోట్లు ఖర్చు చేసి 109 స్కూళ్లు కడుతామని చెప్పిన ప్రభుత్వం గత బడ్జెట్‌లో రూ.2900 కోట్లు కేటాయించగా.. అందులో రూ.200 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లే కేటాయించిందన్నారు. వ్యవసాయానికి గతేడాది రూ. 24,439 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ. 1,260 కోట్లు కోత పెట్టి.. రూ.23,179కోట్లకు కుదించిందని మండిపడ్డారు. రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.18వేల కోట్లే కేటాయించిందని మండిపడ్డారు.

## విద్యార్థుల్లో ధైర్యం, క్రమశిక్షణకు కరాటే అవసరం..

**--ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్‌లో ఓకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ ముందుగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అర్బన్ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంపొందించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా అకాడమీ వేలాది మంది విద్యార్థులను కరాటే క్రీడాకారులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుందని, యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ ఆది శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె. వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి రాజీనామాకు ముహూర్తం ఫిక్స్-కార్యకర్తలకు లేఖ-ఏ పార్టీలోకి ?



హైదరాబాద్, మార్చి 22: లంగాణలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలతో తీవ్ర అసంతృప్తిగా ఉన్న సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇవాళ కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు తాను పెట్టుకున్న ముహూర్తాన్ని వెల్లడించారు. అలాగే భవిష్యత్తు రాజకీయంపైనా ఆయన క్లారిటీ ఇచ్చేశారు. దీంతో గత కొద్ది రోజులుగా జీవన్ రెడ్డిపై జరుగుతున్న ప్రచారాలకు చెక్ పడినట్లయింది. అదే సమయంలో ఆయన కాంగ్రెస్ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీకి తాను ఈ నెల 25న రాజీనామా చేయబోతున్నట్లు జీవన్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన ఓ బహిరంగ లేఖ రాశారు. ఇందులో ఆయన కాంగ్రెస్ లో కొనసాగలేనంటూ వెల్లడించారు. గత 20 నెలలుగా మానసిక క్షోభకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాబట్టి అవమానాలు ఎదుర్కొంటూ పార్టీలో కొనసాగలేనని జీవన్ రెడ్డి కార్యకర్తలకు తేల్చిచెప్పేశారు. అలాగే భవిష్యత్ రాజకీయంపైనా క్లారిటీ ఇచ్చారు. రాజీనామా తర్వాత జగిత్యాలలో స్థానిక నేతలు, కార్యకర్తలతో భేటీ అవుతానని జీవన్ రెడ్డి తెలిపారు. ఇందులో అందరి సలహాలు, సూచనలతో తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు. అలాగే తన రాజకీయ ప్రస్థానంలో మీ తోతడు, మార్గదర్శనం కావాలంటూ కార్యకర్తల్ని జీవన్ రెడ్డి కోరారు. మరోవైపు కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పకముందే ఆయన్ను తమ పార్టీలోకి తెచ్చేందుకు బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో బీజేపీ నేతలతో ఆయన చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. దీనిపై మరో రెండు, మూడు రోజుల్లో పూర్తి క్లారిటీ రానుంది.

## నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

తెలంగాణ వైద్య విధాన పరిషత్ బిల్లు -2026ను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెడతారు. ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల నియామకాల నియంత్రణ, సిబ్బంది, వేతన చెల్లింపుల క్రమబద్ధీకరణ చట్టం సవరణ బిల్లునును డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సభలో చర్చకు పెట్టనున్నారు. ఈ బిల్లుపై చర్చ, ఆమోదం అనంతరం బడ్జెట్‌పై సాధారణ చర్చను చేపట్టనున్నారు. ఇక శాసనమండలిలోనూ ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే బడ్జెట్‌పై సాధారణ చర్చ ప్రారంభమవుతుంది. ఇక తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధించి 2018-19 వార్షిక నివేదికను మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభ, మండలిలో సమర్పించనున్నారు. అలాగే, తెలంగాణ వైద్య విధాన పరిషత్ (రద్దు) బిల్లు-2026'ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. ఇకపై ఇది 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా సేవలందించనుంది. ఇక నుంచి ఉద్యోగులకు 010 పద్దు ద్వారా జీతాలు ఇస్తారు.

## గ్యాస్, చమురు సంక్షోభం వేళ

ప్రధాని ఉన్నత స్థాయి సమావేశం..భద్రత, సరిపోను నిల్వలు ఉండేలా చూసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించడం వంటి వాటిపై దృష్టి సారించారు.గ్యాస్, ముడి చమురు, విద్యుత్, ఎరువులు వంటి వాటిని నిరంతర సరఫరా చేయడం, వీటి పంపిణీలో అలసత్వం ప్రదర్శించకూడదనే అంశాలపై కేంద్ర మంత్రులతో మోడీ చర్చించారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ అత్యవసర భేటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల శాఖామాత్యులు ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా పాల్గొన్నారు. అత్యవసర సమావేశంలో మంత్రి వర్గంతో చర్చించిన మోడీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతానికి మధ్యంతర చర్యల్లో భాగంగా కేంద్రం అన్ని రాష్ట్రాలకు కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల సరఫరాను పెంచింది. విద్యా కేంద్రాలు, ఆస్పత్రులకు గ్యాస్ పంపిణీకి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపింది. గృహోపయోగానికి, కమర్షియల్ వినియోగదారులకు కొత్తగా పీఎన్‌జీ(పైపెడ్ నేచురల్ గ్యాస్) కనెక్షన్లు ఇవ్వాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

## బడ్జెట్ కేటాయింపులపై బీఆర్ఎస్ ఆగ్రహం..

మట్టిండిచెయ్యి చూపించారని మండిపడింది. రూ.4వేల నిరుద్యోగ భృతి, 2లక్షల ఉద్యోగాలు ఎగ్గొట్టారని, 5లక్షల విద్యాభరోసా కార్డుల పేరుతో పది, ఇంటర్, డిగ్రీ విద్యార్థులనూ మోసం చేశారని విమర్శించింది. సబ్బండ వర్గాలకూ బడ్జెట్‌లో కాంగ్రెస్ సర్కార్ ద్రోహం చేసిందంటూ బీఆర్ఎస్ మండిపడింది. ఎస్సీ, ఎస్టీలకు సైతం రూ.12లక్షల పేరుతో మోసం చేశారని.. వారికి 70 శాతం నిధుల కోత పెట్టారంటూ ఆగ్రహించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది బీఆర్ఎస్ పార్టీ. కాగా, ఈ ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు.

## కాంగ్రెస్‌ను బీసీలు క్షమించరు!

విమర్శించారు.ముదిరాజ్‌లనుబీసీ-ఏలోచేర్చాతామన్న హామీని పట్టించుకోవడమే లేదని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్ల పాలనాకాలంలో బీసీలను అడుగడుగునా దగా చేస్తూ వస్తున్నదని ఆరోపించారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రత్యేక నిధులు కేటాయిస్తామని గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్లకు చేరాయని, వాటి ప్రస్తావన బడ్జెట్‌లో ఎందుకు చూపలేదని మండిపడ్డారు.బీసీ సబ్‌ప్లాన్ ఎక్కడికి పోయింది? అని నిలదీశారు. ప్రజల్ని నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తుందని దుయ్యబట్టారు. అసలు కాంగ్రెస్ అంటేనే మోసం, దగా అని, భవిష్యత్తులో బీసీ సమాజం ఆ పార్టీని క్షమించబోదని, నామరూపాలు లేకుండా చేస్తుందని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరవాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టారని గుర్తుచేశారు. నాడు బీసీ ఆత్మగౌరవ భవనాలకు రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలను కేటాయించి బీసీ వర్గాలకు విశేష ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.

## హామీల అమలుకే నిధులు లేవు..

నీరు చూస్తే.. ఇవేనా మనం తాగిందని అనుకుంటామన్నారు. వికారాబాద్‌లో మొదలైన మూసీ నది.. గండిపేట, నల్గొండ ద్వారా కృష్ణా నదిలో కలుస్తుందని చెప్పారు. ఈ నది వల్ల నల్గొండ, హైద్రాబాద్‌లలో ప్రవహించే ప్రాంతాల్లో పంటలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే డెవలప్‌మెంట్ లేదని గుర్తు చేశారు. 60 ఏళ్ల పాటు పాలించినప్పుడు మూసి నదిని ఎందుకు ప్రక్షాళన చేయలేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు నిప్పులు చెరిగారు.

## నేను పార్టీ నుంచి వెళ్లిపోయేందుకు రేవంత్‌రెడ్డే కారణం..

సకాలంలో రుణాలు చెల్లించినవారికి ప్రోత్సాహకంగా రూ.5వేల చెల్లిస్తామని హామీ ఇచ్చి జీవో జారీ చేయగా.. జగిత్యాలలో ఒక బ్యాంకు అధికారులు అమలు చేయకపోవడంతో రైతులకు ప్రోత్సాహకం అందించాలని డిమాండ్ చేస్తూ మంత్రి హోదాలో ధర్నా చేశానని గుర్తుచేశారు. విద్యుత్ అదనపు బిల్లు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీగా సైతం పోరాటం చేశానని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ జగిత్యాల ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడాన్ని విభేదించానని తెలిపారు. రాహుల్‌గాంధీ పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకిస్తూ సూచించిన పాంచ్ న్యాయ్ సూత్రాలకు విఘాతం కలుగుతుందని అధిష్ఠానానికి వివరించానని పేర్కొన్నారు.అయినా పార్టీ అధిష్టానం వైఖరిలో మార్పు రాలేదని, ఎమ్మెల్యేకు ప్రాధాన్యం ఇస్తూ, పదేండ్ల పాటు పార్టీ కోసం పోరాటం చేసిన కార్యకర్తలు, నాయకుల మనోభావాలను దెబ్బతినేలా చేశారని మండిపడ్డారు. జగిత్యాలతో పాటు రాష్ట్రంలో మరో 9 నియోజకవర్గాల్లో ఇలాంటి పరిస్థితే ఉందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ అంతర్గత విషయాల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశానని చెప్పారు. శనివారం మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌కుమార్ వచ్చి పార్టీకి రాజీనామా చేసే విషయంలో పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారని, అయితే సమస్యకు పరిష్కారం, ఆత్మగౌరవం లేనప్పుడు పార్టీలో కొనసాగడం సరికాదని వారికి స్పష్టం చేశానని చెప్పారు. 'నా స్థానంలో మీరుంటే మీరేం చేస్తారని, వారిని ప్రశ్నిస్తే.. వారి వద్ద సైతం సమాధానం కరువైందని' పేర్కొన్నారు. పదేండ్లు ప్రతిపక్షంలో అష్టకష్టాలు పడ్డామని, అధికారంలోకి వచ్చి పదవులు, గౌరవం లభించే సమయంలో ఎవడో శత్రువొచ్చి నోటికాడి ముద్ద లాక్కుంటే ఎంత బాధగా ఉంటుందో అర్థం చేసుకోవాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గంతో తన అనుబంధం విడదీయలేనిదని, తాను ఎమ్మెల్యేగా గెలిచినా, ఓడినా ఇక్కడి ప్రజలు ఆదరిస్తూనే వచ్చారని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో తాను బలపర్చిన వారిని గెలిపించారని గుర్తుచేశారు. కార్యకర్తలు, నాయకులు, శ్రేయాభిలాషులతో ఈ నెల 25న ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటామని స్పష్టంచేశారు.

# కల్తీ ఆహారంపై రంగంలోకి ప్రత్యేక బృందం!




హైదరాబాద్, మార్చి 22: మీరు తినే పన్నీర్ నకిలీది కావచ్చు.. మీరు ఆర్డర్ చేసే చికెన్ కుళ్లిపోయినది కావచ్చు.. చివరికి మీ రోజువారీ టీ పొడి, అల్లం వెల్లుల్లి పేస్టులో కూడా కల్తీ రసాయనాలు ఉండొచ్చు. తెలంగాణలో గత కొంతకాలంగా వెలుగులోకి వస్తున్న ఆహార కల్తీ వ్యవహారాలు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంకా హైదరాబాద్ మహానగరంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో కల్తీ మాఫియా గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసులు " H-FASTμμ (Hyderabad Food Adulteration Surveillance Team) పేరుతో ఓ ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించారు. నగరంలో కలకలం రేపుతున్న కల్తీ దందా గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఖైరతాబాద్‌లో దాదాపు 3000 కిలోల కల్తీ పన్నీర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్సీగుట్టలో అనారోగ్యకరమైన వాతావరణంలో నిల్వ ఉంచిన 800 కిలోల పాడైపోయిన చికెన్‌ను పట్టుకున్నారు. బోరబండతో పాటు లాలాపేటలో కూడా నాణ్యత లేని వస్తువులు, అసిటిక్ యాసిడ్ వంటి రసాయనాలతో తయారు చేస్తున్న సుమారు 1900 కిలోల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును సీజ్ చేశారు. సనత్ నగర్‌లో టీ పొడిలో డస్ట్, కోకో పీట్, కృత్రిమ రంగులను కలిపి విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు. అసలు ఈ »H-FASTμ అంటే ఏమిటి? నగరవాసుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు హైదరాబాద్ పోలీసులు ఈ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లతో కూడిన 28 మంది సభ్యులు ఉంటారు. ఈ టీమ్ నిరంతరం నగరంలోని ఆహార తయారీ కేంద్రాలను పర్యవేక్షిస్తుంది, దాడులు నిర్వహిస్తుంది. కల్తీకి పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఈ బృందం ఉమ్మడి తనిఖీలు నిర్వహిస్తుంది. కవిత పోరాటంతో రంగంలోకి ప్రత్యేక బృందం తెలంగాణలోని హోటళ్లు, రెస్టారెంట్లు, తయారీ కేంద్రాల్లో సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైనంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గడిచిన కొన్ని నెలలుగా గట్టిగా గళం వినిపిస్తున్నారు. ప్రభుత్వం లెక్కల్లో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఆమె ఆధారాలతో సహా బయటపెట్టడంతో పాటు విమర్శలు వెల్లువ మధ్య ప్రభుత్వం దిగొచ్చింది. కల్తీ ఆహారాన్ని అరిగట్టడానికి H-FAST (Hyderabad Food Adulteration Surveillance Team) బృందాన్ని రంగంలోకి దించింది. కవిత పోరాటం: మౌనాన్ని వీడిన సర్కార్ కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు 46 శాతం పడిపోవడం, ఒక్క క్రిమినల్ కేసు కూడా నమోదు కాకపోవడంపై కవిత తీవ్రంగా ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదికగా "ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి కల్తీ మాఫియా ప్రయోజనాలే ముఖ్యమా?" అని ఆమె సంధించిన ప్రశ్నలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. పాలు, పన్నీర్, అల్లం వెల్లుల్లి పేస్టు వంటి నిత్యావసరాల్లో కల్తీ జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె నిలదీశారు. ఈ ఒత్తిడి ఫలితంగానే పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో పనిచేసేలా కొత్త వ్యూహాన్ని రచించారు. రంగంలోకి ఎ-ఖీూూ కవిత లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ, హైదరాబాద్ పోలీసులు 28 మంది సభ్యులతో కూడిన ఈ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.కవిత పోరాటంతో మేల్కొన్న యంత్రాంగం.. ఖైరతాబాద్, బోరబండ, సనత్ నగర్ వంటి ప్రాంతాల్లో దాడులు చేసి వేల కిలోల కల్తీ పన్నీర్, నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును సీజ్ చేసింది. కేవలం కిరాణా షాపులే కాకుండా, బడా రెస్టారెంట్లు, క్యాటరింగ్ సర్వీసులపై కూడా H-FAST బృందం నిఘా పెంచింది. తెలంగాణ ప్రజల ఆరోగ్య హక్కు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న ఈ పోరాటం ఓ సామాజిక బాధ్యతగా మారింది. ఎ-ఖీూూ టీమ్ దాడులు కేవలం ఆరంభం మాత్రమేనని, కల్తీ రహిత తెలంగాణ సిద్ధించే వరకు తన పోరాటం ఆపబోనని ఆమె సంకేతాలిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా గణాంకాల్లో కాకుండా, క్షేత్రస్థాయిలో మార్పు చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# హరీష్‌కు రేవంత్ ఘాటు కౌంటర్-సిద్దిపేటకు మంత్రి ఆఫర్..!



హైదరాబాద్, మార్చి 22: ఆయిల్ పామ్ కంపెనీ ఇక్కడున్న ఎమ్మెల్యే కోసం కాదు, రైతుల కోసమని సిద్దిపేట రైతు ఉత్సవాల్లో బీఆర్ఎస్ నేత హరీష్ రావు (ఘ్రుతీఅంష్ట్ర తీుశీ)ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి (తీవఝుత్ష్ర తీవఽఽఎ)కౌంటర్ ఇచ్చారు. తాను వివక్ష చూపనని, తనది వివక్ష చూపే తత్వం కాదని తేల్చేశారు. తాము పేదల కోసం పని చేస్తాం తప్ప, రాజకీయ నాయకుల కోసం కాదన్నారు. వివక్ష గురించి మాట్లాడాలంటే ఆనాడు కొడంగల్ కు ఎన్ని నిధులు ఇచ్చారో చర్చిద్దాం రండి అంటూ సవాల్ విసిరారు. పదేళ్లు ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదించారు, ఇప్పుడు పదేళ్లు ప్రజలు మమల్ని ఆశీర్వదిస్తారన్నారు. 2029 లో మళ్లీ అధికారం మాదే అని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో ఎమ్మెల్యేగా గెలిపించిన వాళ్లను మంత్రిని చేసే బాధ్యత మా మంత్రులు వివేక్, దామన్నకు అప్పగిస్తున్నానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో ఒకే కుటుంబం నుంచి శాసన ఎమ్మెల్యేలుగా ఉంటున్నారని,ఇతరులకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. మార్పు చేసి చూడండి, మంచి జరుగుతుందో లేదో చూడాలన్నారు. మీరు అడ్డుకుంటే ఏదీ ఆగదంటూ బీఆర్ఎస్ నేతలపై వ్యాఖ్యలు చేశారు. మళ్లీ 2029 లో వస్తాం, సిద్దిపేటలో గెలిపించిన వ్యక్తిని మంత్రిని చేస్తామన్నారు. సిద్దిపేటను 119 నియోకవర్గాలతో సమానంగా చూస్తామని, ఎలాంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం సుభిక్షంగా ఉండదని తాను బలంగా నమ్ముతానన్నారు. అందుకే రైతుల సంక్షేమం విషయంలో ఎక్కడా లోటు రాకుండా రైతుల కళ్లలో ఆనందం చూడాలని రైతు భరోసా నిధులు విడుదల చేశామన్నారు.45 రోజుల్లో మూడు విడతలుగా 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో రైతుల కోసం ప్రతీ నెల రూ.2533కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, తమ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతీ నెల రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తున్నామన్నారు. రైతు సంక్షేమం కోసం రెండేళ్లలో లక్ష కోట్లకుపైగా ఖర్చు చేశామని రేవంత్ తెలిపారు. దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందని, వ్యవసాయంలో మార్పు రావాలని, రైతులు పంట మార్పిడి విధానం అనుసరించాలని కోరారు. గతంలో ప్రాంతాల వారీగా వివిధ రకాల పంటలు పండించేవారని, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పండ్ల తోటలు ఎక్కువగా కనిపించేవని, వరి ఒక్కటే కాదు, అన్ని రకాల పంటల సాగు వైపు రైతుల్ని ప్రోత్సహించాలన్నారు. ఈసారి 71 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేశామని,కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నులకు మించి కొనడం లేదని తెలిపారు. అందుకే పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.పామాయిల్ పంట 3 లక్షల ఎకరాలకు చేరిందని, పది లక్షల ఎకరాలు సాగుచేసినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో కూడా ఆయిల్ పామ్ కర్మాగారం నిర్మించాలని మంత్రి తుమ్మలను కోరారు. వ్యవసాయంలో 12,728 గ్రామ పంచాయితీలకు అంకాపూర్ స్ఫూర్తి కావాలని, ప్రతీ గ్రామాన్ని అంకాపూర్ లా తీర్చి దిద్ది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో పంటలను ఎగుమతులు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణలో పండే ప్రతీ పంటను లాభసాటిగా మార్చడమే బంగారు తెలంగాణ అన్నారు.

# ఖాకీల నీడలో జూదశాల.. కీకారణ్యంలో కోట్ల దందా!



అదో దట్టమైన అటవీ ప్రాంతం, రెండు రాష్ట్రాల సరిహద్దు కీకరారణ్యం. ఆ ప్రాంతంలో అడుగు పెట్టాలంటే అటవీ శాఖ నిబంధనలుంటాయి అలాంటి నిబంధనలను తుంగలో తొక్కి వందల సంఖ్యలో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల పార్కింగ్‌లతో స్వచ్ఛమైన అటవీ ప్రాంతాన్ని జూదాలకు అడ్డాగా మార్చారు కొందరు వ్యక్తులు. వారంలో రెండు రోజులు జరిగే ఈ జూదశాలలో కోట్ల రూపాయల దందా కొనసాగుతుంది. ప్రభుత్వ నిషేధిత ఆటల కోసమే నిర్వహించే ఈ సంతపై దాడులు చేసేందుకు ఏ అధికారులు అక్కడికి రాకుండా చూసుకుంటారు నిర్వాహకులు. అసలు ఆ ప్రాంతం ఎక్కడో.. ఆ జూదశాల నిర్వాహకులు చేసే దందా గురించి తెలుసుకుందాం.ములుగు జిల్లా జాతీయ రహదారి 163 తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామమైన తారలగూడ అటవీ ప్రాంతంలో వారంలో రెండు రోజుల పాటు జరిగే సంతను ఓ ఇద్దరు వ్యక్తులు జూదశాలగా మార్చారు. రాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతాన్ని అడ్డాగా ఎంచుకుని పరిసర ప్రాంత పోలీసు, అటవీ శాఖ అధికారులను డబ్బులతో కమ్మేసారని సమాచారం. దీంతో పస్ర, ఏటూరునాగారం, వాజేడు, నూగురు వెంకటాపురం, పేరూరు రహదారుల వెంట జూద ప్రాంతానికి పందెం కోళ్లతో చేరుకునే వాహనాలను సైతం వాహన తనిఖీలు చేసే పోలీసులు వదిలేస్తారని తెలుస్తోంది.జూద ప్రాంతంలో కోడి పందాలు, పేకాట, కాయ్ రాజా కాయ్ ఆటలు నిర్వహిస్తూ కోట్లల్లో చేతులు మారతాయని సమాచారం. ఈ సంతలో అడుగు పెట్టాలంటే ఎంట్రీలోనే రూ.1500 ఫీజు తీసుకుని చేతిపై ముద్ర వేస్తారు. ఆ ముద్ర ఉన్న వాళ్లే ఆ సంతలో తిరగాలి, పందెంలో పోటి చేయాలి లేకుంటే అక్కడ నుండి గెంటేయడమే వారి నిబంధనలో సూత్రం. జూద ప్రాంతాన్ని మొత్తం ఇద్దరు వ్యక్తులే శాశిస్తారని తెలిసింది.వారు ఓ చోట ఉండి నడిపిస్తుంటారని.. ఆ ప్రాంతానికి చేరుకునే వారిని కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకునేలా చూసుకుంటారని తెలుస్తోంది.లక్ష పందెం వేస్తే వీరి కమీషన్ పది వేయిలు చెల్లించాల్సిందే.. అలా ఒక్క రోజులో వందల మంది వస్తారు అంటే ఆ జూదశాలలో ఏ స్థాయిలో దందా కొనసాగుతుందో అర్థం చేసుకోవాలి.భారీ సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బొలేరోలు చేరుకుని వారంలో రెండు రోజుల పాటు జరిగే సంతలో పలు రకాల నిషేధత జూదాలలో పాల్గొని, మత్తు పానీయాలు, గంజాయి మత్తులో తూగతూ ఎంజాయ్ చేస్తుంటారు.ఏజెన్సీ అటవీ ప్రాంతాన్నీ జూద ప్రాంతంగా మార్చి ప్రభుత్వ నిషేధిత, అసాంఘీక కార్యకలపాలను అడ్డకుని.. వివిధ రకాల జూదాలకు బానిసలుగా మారి కుటుంబాలకు దూరమవుతున్న వారిని రక్షించాలని పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఉ న్న తా ది కా ం ు ల న ు వేడుకుంటున్నారు. అంతేకాకుండా నేరాలను అరికట్టి శాంతియుత వాతావరణాన్ని నెలకొనేలా చూడాల్సిన సంబందిత అధికారులే.. కాసులకు కక్కుర్తి పడి ఇలాంటి వ్యక్తులకు సహకరించి జూదశాల నిర్వహణకు కారకులవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. పస్ర, ఏటూరునాగారం, పేరూర్, వాజేడు, నూగురు వెంకటాపురం, మంగపేట పోలీసులు వాహన తనిఖీల్లో క్షుణ్ణంగా పరిశీలించి ఇలాంటి వాటిని అడ్డుకోవాలని కోరుతున్నారు. తారలగూడ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఈ సంతపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాహకులను అదుపులోకి తీసుకుని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## రేషన్ కార్డులు ఉన్నవారందరికీ 5లక్షల జీవిత బీమా..



హైదరాబాద్, మార్చి 22: తెలంగాణ ప్రభుత్వం మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం వినూత్నమైన పథకాలను తీసుకువచ్చి అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పేరుతో రేషన్ కార్డులు ఉన్న ప్రతీ కుటుంబానికీ జీవిత బీమాను అందించనుంది. ఇటీవల రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ పథకంపై బడ్జెట్ ప్రసంగంలో ప్రకటన చేశారు.తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను పెట్టారు. రూ. 3,24,234 కోట్ల అంచనాలతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో, రాబోయే ఆర్థిక సంవత్సరంలో అమలు చేయనున్న పలు కొత్త పథకాలను ఆయన ప్రకటించారు. వాటిలో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ఒకటి.ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రేషన్ కార్డుదారులకు, రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు 5లక్షల జీవిత బీమా వర్తిస్తుందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక కోటి 15 లక్షల కుటుంబాలు లబ్ధిని పొందుతాయని తెలిపారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్ర పౌరులందరికీ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే వారు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా అండగా నిలిచే ఉద్దేశంతో ఈ పథకం అందిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్లో ఏకంగా నాలుగువేల కోట్ల రూపాయలను కేటాయించారు.ఇదే సమయంలో రాష్ట్రంలో అమలవుతున్న రైతు బీమా పథకం గురించి కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది.